

## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య
- సన్నబియ్యం లబ్ధిదారిని ఇంట్లో భోజనం

5

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 11 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి
- 14 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం
- 56 మంది లబ్దిదారులకు 18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





తిరుమలాయపాలెం, కెరటం న్యూస్

ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో, తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, మిగతా 2లో..

## మామిడి ఎగుమతులను పెంచాలి...

- రైతులను బలోపేతం చేయాలి

2






## విద్యతోనే మన జీవితాలలో వెలుగులు

- ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

3



## ఉపాధితో పాటు కుటుంబ భద్రత పై దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

టూ వీలర్స్ మెకానిక్ ల సమస్యలను తెలుసుకుందుకు గురువారం నేరుగా బీకే బజార్ లోని షాపులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మెకానిక్ యూనియన్ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. కాల్వొడ్డు లోని తీగల వంతెన నిర్మాణంతో కొన్ని టూ వీలర్ మెకానిక్ షాపులు పోతున్నాయని ప్రత్యామ్నాయంగా వారికి అక్కడే ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం లో నిరుపయోగంగా ఉన్న షాపులను కేటాయించాలని కోరారు. షాపు అభివృద్ధి కోసం బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మీరు వృతి పనిలో శ్రమ చేస్తున్నందన మీతోపాటు కుటుంబాల భద్రతకు భీమా కల్పించుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు నమోదు చేసుకోవాలని అర్హత కలిగి వారికి లోన్ అందేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెకానిక్ ల భద్రత, కుటుంబ సంక్షేమం కొరకు ప్రత్యేక యోచన చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పిల్లల చదువులు, కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఖమ్మం టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. కొండల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి ఎల్. మురళి తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయడంతో పాటు సుమారు 2 కోట్ల 74 లక్షలతో ఖమ్మం నుంచి వరంగల్ ఆర్ అండ్ బీ రోడ్డు తక్కెలపాడు వయా పిండిప్రోలు రోడ్డు కూడా మంజూరు అయిందని, త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలులో చెరో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను, వీటికి అనుసంధానంగా ఉన్న షాపులను నేడు ప్రారంభించామని, దీని నిర్మాణానికి కృషి చేసిన అధ్యక్షులకు మంత్రి ప్రత్యేక అభినందనలు



తెలిపారు.

ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో వేసవి కాలంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే రాష్ట్రంలో ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.

గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాలు తీవ్రంగా నష్ట పోయాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించామని అన్నారు. వరద భీభత్సం తో పూర్తిగా దెబ్బతిన్న రాకాసితండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రితో చర్చించి నేడు 52 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందిస్తున్నామని, వీరందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతులకు 21 వేల కోట్ల రుణాల మాఫీ, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 200 కోట్ల రైతు బంధు నిధులు విడుదల చేశామని, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.

అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏడిఏ సరిత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 129ను తక్షణమే సవరించాలి...

- ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ ఛైర్మన్ గుంటుపల్లి





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

టీటీడీసీ హాల్ లో జరిగిన పూర్వ వీఆర్వోల ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సమావేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ట్రెసా అధ్యక్షులు సునీల్ రెడ్డి, నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్కు మరియు వీఆర్వోల సంఘ నాయకులు గురుమూర్తి, నాగుల్ మీరా, బాలకృష్ణ మరియు లవన్ కుమార్. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వీఆర్వోల ఉద్యోగ వ్యక్తిగత ఆమోదం తెలుపుతూ ఇవ్వవలసిన జీఓ. 129 ని తక్షణమే సవరించాల్సిన అవసరం ఉందని దాదాపు 18 సంవత్సరాలు గా వీఆర్వోల బాధ్యతలు నిర్వహించాక నేడు పరీక్షలకు సిద్ధం కావాలని కోరడం జరిగిందని అదేవిధంగా పూర్వపు సర్వీస్ పరిగణనలోకి తీసుకోక పోవడం లాంటి అనేక అంశాలు మారుస్తూ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీ వో ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# మామిడి ఎగుమతులను పెంచాలి...

- రైతులను బలోపేతం చేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మామిడి కొనుగోలుదారుల-అమ్మకందారులు సమన్వంతో మామిడి రైతులను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఈ సమావేశం రైతులను బలోపేతం చేయడానికి, మామిడి ఎగుమతులను ప్రోత్సహించడానికి మరియు తద్వారా జిల్లా మరియు రాష్ట్రం యొక్క వేగవంతమైన ఆర్థిక వృద్ధికి ఒక వ్యూహాత్మక ప్రయత్నం. మామిడిపై జరిగే కొనుగోలుదారుల %-% అమ్మకందారుల సమావేశం లో ప్రసంగించి ఈ విధంగా తెలిపారు. ఖమ్మం జిల్లాలో మామిడి సాగును 32 వేల ఎకరాలలో సాగుచేస్తున్నారు. ముఖ్యంగా సాగులో ఉన్న రకాలు బంగినపల్లి , దశేరి, హిమాయత్, తోతపూరి, రసాలు తదితర రకాలను సాగు చేస్తున్నారు.రైతులు ఎదుర్కొంటున్న మార్కెటింగ్ సమస్యలను పరిష్కరించడానికి మరియు రైతులకు వారి



ఉత్పత్తులకు మెరుగైన లాభదాయక ధరలను నిర్ధారించుకోవడానికి, ఈ సమావేశం ద్వారా అన్ని వాటాదారులను అంటే కొనుగోలుదారులు, ఎగుమతిదారులు మరియు రైతులను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నారు. సమావేశం సమయంలో, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులు, ఏపీఈడీఏ అధికారులు, రాష్ట్ర ఉద్యానవన శాఖ, జిల్లా ఉద్యానవన అధికారులు మరియు ముఖ్యంగా రెండు జిల్లాల నుండి మామిడి పెంపకందారులు పాల్గొనే అనేక చర్చలు జరుగుతాయి. ఇది ప్రీమియం మామిడి




రకాలను ప్రోత్సహించడానికి, అంతర్ జాతీయ మార్కెట్లలో వాటి దృశ్యమానతను పెంచడానికి ఒక వేదికగా కూడా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమం నాణ్యత ప్రమాణాలు మరియు ఎగుమతి అవసరాల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది, ఉత్పత్తి ప్రపంచ అంచనాలను అందుకుంటుందని నిర్ధారిస్తుంది. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ బి.బాబు, జిల్లా ఉద్యాన %d% పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్, శాస్త్రవేత్తలు, ఏపీఈడీఏ అధికారులు, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే మన జీవితాలలో వెలుగులు

● ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**ఖమ్మం టౌన్ కెరటం న్యూస్**

చీకటిలో , దారిద్ర్యంలో , ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా అణగారిన మన బ్రతుకులు విద్యతోనే బాగుపడతాయని , మన జీవితాలలో వెలుగులు నింపుతాయని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి మాసోత్సవాల ను పురస్కరించుకొని మహిళలు విద్య , చట్టాలు బి పరిష్కార మార్గాలు అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రం సిద్ధించి అనేక దశాబ్దాలు గడిచిన దళిత వర్గాలు అంటే సమాజంలో చిన్న చూపు , వివక్షత ఇంకా సమస్య పోలేదని ఫాదర్ ప్రవీణ్ కుమార్ హత్య ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. దేశంలో బహుజనులైన వారు పాలకులుగాలి ఉండాల్సి ఉండగా కేవలం కొద్ది శాతం మంది మాత్రమే పాలించడం వెనుక విద్య ముఖ్య కారణంగా అభివర్ణించారు. దేశానికి స్వాతంత్రం రాకముందు దేశంలోని బడుగు బలహీన అణగారిన వర్గాల దీనస్థితి లో మార్పులు తీసుకుని వచ్చేందుకు మహాత్మ జ్యోతిబా పూలే చేసిన కృషి , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు పొందుపరిచిన హక్కులు వల్లనే నేడు మనం ఈమాత్రమైన జీవితాలను అనుభవిస్తున్నామన్నారు. గుడిసె కూడా లేని కేవలం పశువుల పాకలో తాను తన తల్లిదండ్రులు జీవించిన ఆనాటి పరిస్థితులను వివరిస్తూ పూలే , అంబేద్కర్ తమ జీవితాలను త్యాగం చేసి తమలాంటి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన అనేక చట్టాలు , నిర్మించిన పాఠశాలలు, ఏర్పాటుచేసిన హాస్టళ్ళు , పూలే ,అంబేద్కర్ లా ఉద్యమాలు తనలాంటి వాడిని దేశ విదేశాలలో పాఠాలు ,ప్రసంగాలు చేసే స్థాయికి తీసుకెళ్లాయన్నారు. కాబట్టి విద్య యొక్క అవశ్యకతను గుర్తించి, తమ పిల్లలను మాత్రమే





కాకుండా తాము కూడా చదువుకొని , సమాజం , రాజ్యాంగం గురించి అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజులలో మీరు బాగుపడటమే కాకుండా సమాజాన్ని కూడా బాగు చేసే ప్రయత్నాలను ఇప్పటినుండే ప్రారంభించాలని సూచించారు. ఎస్సిఇ టి విద్యా సస్థల డైరెక్టర్ ధాత్రి మాట్లాడుతూ పూలే వంటి మహనీయుల జీవిత చరిత్రలను విస్తృత పర్చాలని మాట్లాడుతూ మన అణగారిన వర్గాల అభ్యున్నతికి సమాజంలోని వెళ్ళుని పోయిన రుగ్మతలను రూపుమాపే క్రమంలో తొలి సామాజిక ఇంజనీర్లుగా బుద్ధుడు, పూలే మొదటి వరుసలో ఉన్నారని , వారి ఆశలు , ఆశయాలకు అనుగుణంగా ఈనాటి నుండి మనం మన జీవితాలను అంకితం మొనర్చాలని సూచించారు. తొలుత మహనీయులు , వీరనారీమణుల



చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాయకులు ఫక్రుద్దీన్ , కొమ్ము రమ , విజయ్ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేయించారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి సూచిస్తూ పూలే ,అంబేద్కర్ వంటి వారి కృషితోనే ప్రస్తుతం తాను ఈ స్టేజి పై నిలబడి మాట్లాడుతున్నానని తెలిపారు. ఆదివాసి మహిళ పారిశ్రామికవేత్త బిఎన్ .రత్న మాట్లాడుతూ విద్య తోపాటు మహిళలకు స్వాలంబన ముఖ్యమైన అవసరమన్నారు. కాబట్టి మహిళలు ... ఓ మహిళ మేలుకో , దేశాన్ని ఏలుకో అనే మాటను మర్చిపోకూడదన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీకళ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక అభ్యాసనగా మాత్రమే కాకుండా వారి ఆశయాలను ముందుకు తీసుకునే వెళ్లే విధంగా మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. లెక్చరర్ విజయ్ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార , సామాజిక ఉద్యమకారులు , గిరిజన నాయకులు సురేష్ నాయక్ , వీరన్న నాయక్ , మీగడ రామారావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , నకిరీ కంటి సంజీవరావు , రవీందర్ నాయక్ , శివ , రమేష్ ,మేఘన, సుజాత ,రమణి, అఖిల్, నాగలక్ష్మి, జగదీష్ ,మురళి ,సత్యనారాయణ ,సమితి నాయకులు త్రివేణి , జ్యోతి , విజయ, సుశీల, కవిత, రమా , కల్పన ,చందు , లక్ష్మి ,నాగేంద్ర ,ఝాన్సీ ,ప్రమీల ,పూజ శ్రీ ,సుభద్ర, భవాని ,ఉషా, లలిత, సునీత, శ్రీదేవి ,స్వాతి, చంద్ర శ్రీ , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఐక్యత పీడీఎస్‌యూ



**ఖమ్మం టౌన్ కెరటం న్యూస్**

జీనా హైతో మర్నా సీఖో, కదం కదం పర్ లడ్ నా సీఖో" అంటూ నినదించి, శాస్త్రీయ భావజాలంతో మతోన్మాద చీకటిని తొలగించడానికి నిప్పురవ్వగా వెలిగిన జార్జిరెడ్డి విద్యార్థుల స్ఫూర్తి కెరటంలా నిలిచారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. స్థానిక ఎస్. ఆర్ %ఇ%బి. జి. యన్. ఆర్ కాలేజి నందు కామ్రేడ్ జార్జ్ రెడ్డి ఫోటో కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ... ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 14, 1972న 32కత్తి పోటులతో మతోన్మాద చేతిలో జార్జ్ రెడ్డి అమరులై నేటికి 53ఏళ్లు గడుస్తున్నా జార్జి ఇంకా మన మధ్య సజీవ జ్ఞాపకంగా, విప్లవశక్తిగా జీవిస్తున్నాడన్నారు.. ప్రజలను కుల మతాలుగా చీల్చి, కరుడుగట్టిన హిందుత్వాన్ని ప్రచారం చేయడం కోసం, విద్యా కార్పొరేటీకరణ చేస్తూ , జాతీయ విద్యావిధానం అనే ముసుగు ధరించి కార్పొరేట్లకు దోచిపెట్టే విధానమే నేడు అధికారం చెలాయిస్తుండటాన్ని మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. అసామాన్య త్యాగాలతో జార్జి వారసత్వాన్ని కొనసాగిస్తున్న ప్రగతిశీల విప్లవ విద్యార్థి శక్తులు శాస్త్రీయ విద్యావిధానాన్ని సాధించే లక్ష్యంగా పోరాటాలు ముందుకు తీసుకు పోవడం కోసం విద్యార్థులు కంకణబద్దులు కావాలన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను పతనం చేస్తూ ప్రభుత్వ విద్యా విధానంను ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యా సంస్థలలో మత, భావజాలానికి కల్లోలాలకు, వ్యతిరేకంగా విద్యార్థులు జార్జ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పీడీఎస్ యూ కాలేజి కార్యదర్శి సందీప్, ఉపాధ్యక్షులు నసీర్, నాయకులు సాయి, నిఖిల్, వరుణ్, అలేఖ్య, పృథ్వి, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన శ్రేయాస్ మీడియా అధినేత శ్రీనివాస్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని తెలుగు చిత్ర పరిశ్రమ సినీ నిర్మాత, శ్రేయాస్ మీడియా అధినేత గంద్ర శ్రీనివాసరావు గురువారం రాత్రి ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లిలో జరిగే ఓ శుభ కార్యానికి మంత్రి పొంగులేటిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంద్ర శ్రీనివాస్ మంత్రిని శాలువా తో సన్మానించారు. అనంతరం మంత్రి పొంగులేటి కొద్దిసేపు గంద్ర శ్రీనివాస్ తో ముచ్చటించారు. మంత్రిని కలిసిన వారిలో ఖమ్మం శ్రేయస్ మీడియా ప్రతినిధి నల్లి శ్యాంప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు సరఫరా చేయాలి: పిఓడబ్ల్యూ డిమాండ్

**ఖమ్మం కెరటం న్యూస్**

రేషన్ షాపుల్లో సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీదేవి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి మాట్లాడుతూ ప్రజల ఆందోళన మేరకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులలో సన్న బియ్యం అర్హులైన పేద ప్రజలకు ఇవ్వడం అభినందనీయం . ఒక్క సన్నబియ్యమే కాకుండా 12 రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా అందజేయాలని అనేక పర్యాయములు కోరినప్పటికీ ఒక సన్న బియ్యం మాత్రమే ఇవ్వడం సరికాదు. ప్రజల నిత్యావసర వస్తువులైన చక్కెర, గోధుమలు, పప్పు,నూనె ఉప్పు ,కారం, పసుపు, చింతపండు తదితర12 రకాల సరుకులు ఇవ్వడం లేదు.. అలాగే గత పది సంవత్సరాల కాలం నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదు .అనేకమంది అర్హులైన పేద ప్రజలు రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులుపడుతున్నారు. ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో అనేకమంది ప్రజలు నిత్యవసరాలను బయటి మార్కెట్ లో కొనుగోలు శక్తి లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పేదలందరికీ అందుబాటులో ఉండేటట్లుగా 12రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సప్లై చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది .కనుక ఈ 12 రకాల నిత్యావసర వస్తువులను తప్పనిసరిగా ప్రజలందరికీ సప్లై చేయాలని, అలాగే ఇప్పటివరకు రేషన్ కార్డు లేకుండా ఉన్న కుటుంబాల వారికి తప్పనిసరిగా రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షులు టిఝాన్సీ ,సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ,అంజలి, సుజాత ,అరుణ తదితరులు జిల్లా ప్రతినిధి బృందంలో పాల్గొన్నారు.

# పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



**ఖమ్మం కెరటం న్యూస్**

మాజీ భారత ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం నగరం 3టౌన్ అధ్యక్షుడు కొణతం లక్ష్మీనారాయణ అధ్యక్షతన రత్న గార్డెన్స్ లో జరిగిన సంఘటన పర్వ్ సదస్యతా అభియాన్" సమావేశం లో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ పాల్గొని మాట్లాడారు . 1980 ఏప్రిల్ 6న స్థాపించిన భారతీయ జనతా పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ , శాఖలుగా విస్తరిస్తూ ప్రధానమంత్రి బీమా యోజన , ప్రధానమంత్రి సురక్ష యోజన , ప్రధానమంత్రి సుకన్యా యోజన , అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రజలకు పరిచయం చేసిందని అన్నారు . అలాగే 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీరును భారతదేశంలో విలీనం చేసిందని , త్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసి మైనార్టీ సోదరీమణుల హక్కులను రక్షించిందని , అంత్యోదయ పథకం ద్వారా పేదలకు కడుపు నిండటానికి ప్రతి మనిషికి ఐదు కేజీల సన్న బియ్యం ఇస్తుందని కుటుంబ పాలనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని , దేశ రక్షణకు జాతీయ సమైక్యతకు భారతీయ జనతా పార్టీ ఆశాకిరణమని కొనియాడటం జరిగినది . ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ , శాసనాల సాయిరాం , ఈదుల వీరభద్రం , జంగిలి రమణ , దోన్వన్ దాసు , రాహుల్ , గోనెల శివ , శీలం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

# మతోన్మాదం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి




- **సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ అరుణ్ కుమార్**

**ఖానాపురం హవేలి కెరటం న్యూస్**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వచ్చి అవకాశవాదంతో హిందూ మతోన్మాద ఎజెండాని నిసిగ్గుగా అమలు చేస్తుందని ఇది దేశానికి ఎంతో ప్రమాదం అని యువత మతోన్మాదం పట్ల అప్రమత్తంగా ఉండాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ అరుణ్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. యత్రా శ్రీకాంత్ అంతిమయాత్ర లో పాల్గొనడానికి ఖమ్మం వచ్చిన సందర్భంగా సిపిఎం ఖానాపురం హవేలీ నూతన కార్యాలయా న్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎమ్ సాయిబాబుతో కలిసి సందర్శించి అక్కడ ఉన్న యువతతో కాసేపు దేశ రాజకీయాలపై ముచ్చటించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో బిజెపి హిందూ మతోన్మాదం మరింత పెచ్చరిల్లే అవకా శం ఉందని, హిందుత్వ పేరుతో ముస్లిం మరి యు క్రిస్టియన్ మైనార్టీలపై విద్వేషాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య అనైక్యతను సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని బిజెపి చూస్తుం దని, ఈటీవల కుంభమేళా పేరుతో హిందువులం దరినీ భక్తి ముసుగులో హిందుత్వం ఏజెండా వైపు ఆకర్షించిందని, ఇటీవల నిరుద్యోగం పెరిగి యువత ఉపాధి లేక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అలాంటి యువతను లక్ష్యంగా చేసుకుని బిజెపి వారిలో హిందూ మతోన్మాద మత్తును ఎక్కించి వారిని తమ వైపుకు తిప్పుకుం టుందని, మతోన్మాద ప్రమాదం నుంచి యువ తను అప్రమత్తం చేసి లౌకిక భావాలను దేశభక్తిని పెంపొందించాలని ఆ బాధ్యత ప్రధానంగా మనపైనే ఉన్నదని ఆయన అన్నారు. ఈ సందర్భ ంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబా మాట్లాడుతూ యువత ఎప్పటికప్పు డు రాజకీయ చైతన్యాన్ని నింపుకోవాలని, అందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని, రాజకీయ చైతన్యం తోటే రాజకీయ మార్పు సాధ్యమవుతుందని అన్నారు. పార్టీ కార్యాలయా న్ని రాజకీయ చైతన్య నింపే అధ్యయన కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతరావు, పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, గాలి అంజయ్య, నల్లమల సత్యనారాయణ, వేదగిరి మురహరి, కె.వి నవీన్, గోగినేని కిషోర్, దంతాల నరసింహారావు, ప్రజానాట్యమండలి నాయకులు ముత్యాలు,పిన్నింటి శ్రీనివాసరావు, పున్నారావు, యూత్ నాయకులు పవన్, మురళి, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్బార్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో, ఎన్ఎస్ఎస్ డిపార్ట్మెంట్ మరియు విద్యార్థుల సహకారముతో 50 మంది కళాశాల విద్యార్థులు రక్త దాన శిబిరములో పాల్గొని రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ జాకీర్ ఉల్లా మాట్లాడుతూ యుక్త వయసు లొ ఉన్న విద్యార్థులు రక్త దానము చేయడం వలన ఆపద లో ఉన్నవారికి సహాయం చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు విద్యార్థులకు రక్త దానం చేయడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు ఆయన మాట్లాడుతూ రక్తదానం చేస్తున్న వారు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు మరియు రక్తదానం మీద అవగాహన కల్పించడం జరిగినది. రక్తదానం కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్,పిచ్చయ్య, లయన్ డీపీసీ రావు లయన్స్ గెల్లా శ్రీరామ్, లైన్స్ దుర్గనాగేశ్వరావు, లైన్స్ కృష్ణమూర్తి, లైన్స్ లక్ష్మీనర్సింహరావు, డాక్టర్ సందీప్, ప్రభుత్వ బ్లడ్ బాంక్ సిబ్బంది పాలుగొన్నారు.

# నిబంధనల ప్రకారమే నర్సరీలు నిర్వహించాలి






- **ఉద్యాన, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎంవీ మధుసూదన్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నర్సరీ చట్టం ప్రకారం మిరప నర్సరీలు నడుచుకోవాలని నాణ్యమైన మిరపనారును పెంచాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి రండి మధుసూదన్ ఆదేశించారు. ఈరోజు ఖమ్మం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తూ మిరప నర్సరీ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించి నర్సరీ చట్టంలోని సూచనల ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన కంపెనీల నుండి నాణ్యమైన విత్తనాలు సేకరించి, ఉద్యాన అధికారుల పర్యవేక్షణలో నారు పెంచి రైతులకు సరఫరా చేయాలని కోరినారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు రాబోవు సీజన్లో కల్తీ లేని నారు సరఫరాకు ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈరోజు మిరప నర్సరీ యజమానులతో ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ నర్సరీ యజమానులు తప్పనిసరిగా రిజిస్టర్లు పాటించాలని లైసెన్స్ డీలర్ల దగ్గరే నారు కొనుగోలు చేయాలని తెలిపారు. సహాయ వ్యవసాయ అధికారి వాసవి రాణి మాట్లాడుతూ నర్సరీ యజమానులు నర్సరీ చట్టం ప్రకారం నడుచుకుంటూ సి డి యాక్ట్ లోని నిబంధనలను లోబడి లైసెన్సులు సర్టిఫికెట్ పొందినటువంటి కంపెనీల నుండి మిరప విత్తనాలు కొనుగోలు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో నర్సరీ యజమానులు హనుమంతరావు నరసింహారావు నాగేశ్వరరావు తదితరులు తమ అభిప్రాయాలను తెలియపరిచారు, అలాగే వారి సమస్యలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయం అధికారులు మాట్లాడుతూ వారు నర్సరీలను తనిఖీ చేస్తామని తెలిపారు. పట్టు పరిశ్రమ అధికారి ముత్యాలు వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులు, 288 నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య
- సన్నబియ్యం లబ్ధిదారిని ఇంట్లో భోజనం





ఖమ్మం టౌన్, తెరటం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సన్నబియ్యం పంపిణీలో భాగంగా ఖమ్మం నగరంలో 32వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు రత్నావత్ వీరమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన విషయం అని అన్నారు. ఈ పథకంపై ప్రభుత్వం 13500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు శత విధాల ప్రయత్నిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేదల కండ్లల్లో ఆనందాలు, హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ దిప్ప శంకర్ నాయక్, ఏలూరి రజనీ, విశ్వసాని స్వరూప, ఊరుకొండ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌ను రద్దు చేసేందుకు కుట్రలు





హైదరాబాద్ టౌన్, తెరటం న్యూస్

దళిత,గిరిజన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మెస్ చార్జీలను తక్షణం చెల్లించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లు డిమాండ్ చేస్తున్నారు. బకాయి పడ్డ నిధులను తక్షణం విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం.కార్పొరేట్ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం గత 25 సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కీం పేరుతో జిల్లాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివించే పథకం ఇది. దీనివలనా అప్పటివరకు వేలాదిమంది ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి, ఉద్యోగ అవకాశాలు పొందారు. ఇటువంటి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చి రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నది. అందుకే గత పదిహేనేళ్లుగా కాలంగా ప్రవేటు పాఠశాలలకు మెస్ చార్జీలు,స్కాలర్ షిప్ రూపంలో బకాయి పడ్డ 130 కోట్ల విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నది. ఈ పథకం రద్దు అయితే దళిత, గిరిజన పిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దళిత గిరిజన సంఘాలు స్పందించి ఉద్యమను ఉధృతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పితృవియోగంలో బీజేపీ నేత కుటుంబానికి సంఘీభావం

- నాయుడు రాఘవరావు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరి.





ఖమ్మం టౌన్, తెరటం న్యూస్

బీజేపీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు పితృవియోగాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సంబారి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం రాథోడ్, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి మధుసూదన్ రావు, సుబ్బారావు, రవీందర్ పరామర్శకు వచ్చారు. ఇక మండల అధ్యక్షులైన పాలకొల్లు శ్రీనివాస్, బానోతు విజయ్, గొర్ల ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, చల్లా నాగులు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాంబాబు, నాగస్వామి, సీనియర్ నాయకులు వెంకటరామారావు, సాయిచంద్, రమేష్, మంద శివ, సాలి శివ, చీకటి వసంతరావు, కార్తీక్ సుధాకర్ తదితరులు కూడా పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.